మోసపోయి గోసపడుతున్నం

- ఇప్పుడు మేల్కోకపోతే ఆగమైతం
- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌దే
- బీఆర్ఎస్‌కు ఓటేసి కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి
- వెంకట్రామిరెడ్డి విజయం ఖాయం
- నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి
- నర్సాపూర్, వెల్దుర్తి, శివంపేట మండలంలోని తండాల్లో విస్తృత ప్రచారం

ప్రచారంలో భాగంగా వెల్దుర్తి అంగడిలో టమాటలు విక్రయిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్ మున్సిపాలిటీలోని వార్డులో వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం

శివ్వంపేట: సీతారాం తండాలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

నర్సాపూర్, మే 11: ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయం ఖాయమని తేలిపోయిందని ఎమ్మెల్యే సునీతాల క్ష్మారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలో వెంకట్రామి రెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. సంగా రెడ్డి మార్గంలోని సర్దార్ పాపన్న విగ్రహం నుంచి పాదయా త్రగా బయలుదేరి మున్సిపాలిటీలోని ప్రతి వీధికి తిరు గుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రా మిరెడ్డికి ఓటేసి గెలిపిస్తామని ప్రజలు ముక్తకంఠంతో చెబు తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రచారంలో రాష్ట్ర నాయ కులు సంతోష్‌రెడ్డి, సత్యంగౌడ్, ఎన్నికల ఇన్‌చార్జి సింగా యిపల్లి గోపి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, నాయకులు సూరారం నర్సింహులు, షేక్ హుస్సేన్, వెంకట్, బాల్‌రెడ్డి, రాంచందర్, మండల అధ్య క్షుడు శేఖర్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి పాల్గొన్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట, మే 11: వంద రోజులు గడిచినా కాంగ్రెస్ హామీలు అమలుకు నోచుకోక మోసపోయి గోసపడుతు న్నామని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. శివ్వంపేట మండలంలోని సామ్యతండా, మార్లగడ్డ తండా, తుక్యతండా, గేమ్సింగ్‌తండా, బిక్యతండా, నాను తండా, తాళ్లపల్లితండా, సీతారాంతండా, కలురాంతండా, జగ్యతండా, భీమ్లాతండా, శంకర్‌తండా, తౌర్యతండాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంక ట్రామిరెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ అందివ్వా లని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మన్సూర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మర్రి సత్తిరెడ్డి, గోవింద్ నాయక్, సీనియర్ నాయకులు తూము కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, యాదగౌడ్ , రాజశేఖర్‌గౌడ్, అశోక్‌గౌడ్, మైసయ్య యాదవ్, గిరిజన నాయకుడు చెన్నా నాయక్ పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

వెల్దుర్తి, మే 11: హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎంపీ ఎన్నికలలో బీఆర్ఎస్‌ను గెలిపించి, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీతాల క్ష్మారెడ్డి అన్నారు. వెల్దుర్తిలో శనివారం వారంతపు అంగ డిలో మండల నాయకులతో కలిసి ప్రచారం చేశారు. వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటీ అమలుచేయలేదని మండిపడ్డారు.

మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, మే 11: మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిం దని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపా ల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వీరోజిపల్లి, జూకల్, మల్కాపూర్, కమలా పూర్, పెద్దశంకరంపేట తదితర గ్రామాల్లో జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లకు తగిన గుణపాఠం చెప్పాల న్నారు. హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నద న్నారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలిఅనిల్‌కుమార్ కారు గుర్తుకు ఓటేసి అత్య ధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్ర మంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జడ్పీటీసీ విజయ రామరాజు, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, ఎంపీటీసీ దత్తు, నాయకులు సురేశ్‌గౌడ్, మాణిక్‌రెడ్డి తదితరులున్నారు.

ప్రచారం పరిసమాప్తం.. 48 గంటలు సైలెంట్

మెదక్, మే 11 (నమస్తే తెలంగాణ): పార్ల మెంట్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. మైకులు మూగబోయాయి. పోలింగ్‌కు 48 గంటల ముందు ప్రచారం ముగించాల్సి ఉండడంతో శనివారం సాయంత్రం 5 గంటల వరకు ప్రచారాన్ని పూర్తి చేశాయి. ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ సమావేశాలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహిం చాయి. బీఆర్ఎస్ నుంచి పార్టీ అధినేత కేసీ ఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీ జాతీయ, రాష్ట్ర నాయకులు బహి రంగ సభల్లో పాల్గొన్నారు. సోమవారం ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభంకా నుంది. మెదక్ ఎంపీ స్థానానికి మొత్తం 44 మంది బరిలో నిలిచారు. వారిలో బీఆర్ఎస్ నుంచి వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ నుంచి నీలం మధు, బీజేపీ నుంచి రఘునందన్ రావు పోటీ చేస్తున్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

ర్యాండమైజేషన్‌లో కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, మే 11 (నమస్తే తెలంగాణ): మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పోలింగ్ కేం ద్రాలకు మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లను కేటా యించినట్లు రిటర్నింగ్ అధికారి రాహుల్ రా జ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎన్ ఐసీ హాల్‌లో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సమీ ర్ మాధవ్ కుర్కోటి సమక్షంలో మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేశారు. పో లింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే ఎన్నికల సిబ్బంది జాబితాను అందజేశారు.

ఓటు బ్రహ్మాస్త్రం: ఎస్పీ బాలస్వామి

జిల్లాలో 144 సెక్షన్ అమలు

మెదక్ అర్బన్, మే 11: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగ కుండా నేటి నుంచి 14వ తేదీ సాయంత్రం వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ డాక్టర్ బాలస్వామి శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగుంపులుగా తిరగొద్దని, బహిరంగ సభలు, ర్యాలీల నిషేధం ఉందని పేర్కొ న్నారు. పౌరుల చేతిలో ఓటు బ్రహ్మాస్త్రం లాంటిదని ఎస్పీ డాక్టర్ బాలస్వామి శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పౌరు డికి ఓటు ఎంతో కీలకమని, ప్రపంచ స్థితిగ తులను మార్చే శక్తి కేవలం ఓటుకే ఉంటుం దని పేర్కొన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా ప్రతి పౌరుడు ఎన్నికల ఉల్లంఘన కార్యక్ర మాలపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రామాయంపేట, మే, 11: మండలంలోని ఝూన్సీలింగాపూర్ గ్రామ శివారులో గుర్తుతె లియని మృతదేహం శనివారం లభించినట్లు కామారెడ్డి రైల్వే ఎస్సై తావు నాయక్ తెలిపా రు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. ఝూన్సీలింగాపూర్ గ్రామ శివారులోని ఓ రూంలో కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృత దేహం నుంచి దుర్వాసన రావడంతో పశువు ల కాపరులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కామా రెడ్డి రైల్వే పోలీసులు ఎస్సై.తావునాయక్ ఆధ్వర్యంలో ఘటనా స్థలానికి చేరుకుని పం చనామా చేశారు. పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించా రు. సుమారు 45 రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని, వయస్సు సుమారు 40 నుంచి 45 ఏండ్లు ఉంటుందని, కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ బస్సులో ఆగిన గుండె

వడ్ల అంజయ్య మృతదేహం

పెద్దశంకరంపేట, మే 11: నారా యణఖేడ్ నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో గుండెపో టు రావడంతో వ్యక్తి మృతి చెంది న ఘటన పెద్దశంకరంపేట మండ లం కోలపల్లి గ్రామ శివారులో శనివారం జరిగింది. కర్ణాటక మండ లంలోని నాగధర్ గ్రామానికి చెం దిన వడ్ల అంజయ్య నారాయణ ఖేడ్ నుంచి సికింద్రాబాద్‌కు ఆర్టీసీ బస్సులో వెళ్తున్నాడు. మార్గమధ్య లో పెద్దశంకరంపేట సమీపంలో కూర్చున్న సీట్లోనే అతడికి గుండె పోటు రావడంతో అక్క డికక్కడే మృతి చెందాడు. విషయం తెలవగానే డ్రైవర్ కుటుంబసభ్యులు, అధి కారులకు సమాచారం అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న పౌర సరఫరాల డీఎం

పాపన్నపేట, మే 11: ఏడుపాయల దుర్గా మాతను పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరికృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి శని వారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యే క పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించా రు. ఆయనతో కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం చైర్మన్ రమేశ్‌గుప్తా, ధర్మకర్త రఘు వీర్, నాగభూషణం, ఆశోక్‌గుప్తా ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

రమేశ్ (ఫైల్)

చేగుంట, మే 11: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన చేగుంట మండలం లోని చెట్లతిమ్మాయిపల్లిలో శనివారం జరిగింది. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చెట్లతిమ్మాయిపల్లి నడిమి తండాకు చెందిన మాలోత్ రమేశ్(34) కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. వారికున్న రేకుల షెడ్డులో నివసి స్తున్నాడు. ఇంటి వెనుక ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో మంటలు చెలరేగి ఇంట్లోని ఫ్యాన్ కాలి మెరుపులు వచ్చాయి. దీంతో రమేశ్ డోర్ తీస్తుండగా విద్యుత్‌షాక్ తగిలి కిందపడ్డాడు. అతడి భార్య అమృత పట్టుకోగా ఆమె షాక్‌కు గురైంది. రమేశ్‌ను చికిత్స నిమిత్తం నార్సింగిలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. అప్ప టికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య అమృత ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామా యంపేట ఏరియా దవాఖానకు తరలిం చారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై బాల్ రాజు తెలిపారు.

30 నుంచి వేంకటేశ్వర ఆలయం బ్రహ్మోత్సవాలు

మెదక్ మున్సిపాలిటీ, మే 11: మెదక్‌లోని వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నె ల 30 నుంచి జూన్ 2 వరకు నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మధుసూదన్ తెలిపారు. శనివారం ఆల యంలో బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

పెద్దమ్మ ఆలయంలో కుంకుమార్చన

నిజాంపేట, మే 11: నిజాంపేటలోని పెద్దమ్మ ఆలయంలో వైభవంగా కుంకుమా ర్చన నిర్వహించారు. నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుడు రామ్మోహన్‌శర్మ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం చేశారు. అనం తరం అన్నదానం చేశారు.

దుర్గామాత సన్నిధిలో బీజేపీ నాయకులు

పాపన్నపేట, మే 11: మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు వడ్ల సంతోష్ ఆధ్వ ర్యంలో ఏడుపాయల వనదుర్గామాతకు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. వారితో ఓబీసీ మండల అధ్యక్షుడు నీరుడి సత్యనా రాయణ, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, లక్ష్మణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ప్రకాశ్‌నా యక్, ఉపాధ్యక్షుడు బాగేశ్ ఉన్నారు.

బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీడీ కార్మికులు

రామాయంపేట, మే 11: బీడీ కార్మికులు బీజేపీకి ఓటు వేయవద్దని హెచ్‌ఎంఎస్ బీడీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఈదర మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం రామాయంపేటకు విచ్చేసిన ఆయన బీడీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి బీజేపీ ప్రభుత్వంపై నిప్పులుచేరిగారు. పరి శ్రమలతో ఒప్పందం కుదుర్చుకుని కార్మిక లను బీజేపీ నిండా ముంచిందన్నారు.

మృతదేహం ఖననంపై ఇరువర్గాల మధ్య గొడవ

మెదక్ అర్బన్, మే 11: మృతదేహం ఖన నంపై ఇరువర్గాల మధ్య గొడవ జరగ డంతో మెదక్ పట్టణ సీఐ దిలీప్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరి ష్కరించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్‌లో ఎర్రోల్లవాడకు చెందిన సిద్ధయ్య శనివారం మృతి చెందాడు. దీంతో కుటుంబీకులు పసుపులేరు వాగు గంగమ్మ గుడి వద్ద మృతదేహాన్ని ఖననం చేయడా నికి తీసుకెళ్లారు. తాము రిజిస్ట్రేషన్ చేసు కున్న భూమిలో ఎలా ఖననం చేస్తారని వడ్డెర కులస్తులు వారిని అడ్డుకున్నారు. దీంతో మృతదేహాన్ని మెదక్- హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఉంచి మృతుని కుటుం బ సభ్యులు, బంధువులు ఆందోళన చేశా రు. చివరకు వడ్డెర కులస్తులతో సీఐ మాట్లా డి మృతదేహాన్ని ఖననం చేయించారు.

మెదక్ రహదారిలో ట్రాఫిక్‌జామ్

మెదక్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

- రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేస్తా
- ప్రతి పేద కుటుంబానికి రూ.పది లక్షల ప్రమాద బీమా చేస్తా
- మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

మెదక్ అర్బన్, మే 11: మెదక్‌లో బీఆర్ఎస్ బలంగా ఉన్నదని, విజయం ఖాయమైందని, పార్టీకి పోటీలేదని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం లో జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి ఆ ధ్వర్యంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డితో కలి సి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్ర జల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. కాం గ్రెస్ అన్నివర్గాలను మోసం చేసిందని, రైతు లు, విద్యార్థులు, వృద్ధులకు ఆశ చూపి దగా చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం తెలంగా ణకు రావాల్సిన నిధులు ఇవ్వకుండా అభివృ ద్ధిని కుంటుపరిచే ప్రయత్నం చేసిందన్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు కుట్రపూరి తమైన ఫేక్ వీడియోలను ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ వాడి, వాయిస్‌ను ఉపయోగించి తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. రూ.100 కోట్లతో వెంకట్రా మిరెడ్డి ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు విద్య, ఉపాధి కల్పించడంతోపాటు మహిళా సాధికా రతకు పాటుపడతానన్నారు. ప్రతి చోటా ఫంక్షన్ హాల్ నిర్మించి పేదల శుభకార్యాలకు ఒక్క రూపాయికి అందిస్తానన్నారు. ప్రతి పేద కుటుంబానికి పది లక్షల ప్రమాద బీమాను ఉచితంగా అందిస్తానని హామీ ఇ చ్చారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి ఉన్నారు.

వెంకట్రామిరెడ్డికి గిరిజన తండాల పూర్తి మద్దతు

బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, ఓయూ జాక్ చైర్మన్ కరాటే రాజునాయక్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, ఓయూ జాక్ చైర్మన్ రాజునాయక్

నర్సాపూర్, మే11: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికే ఓటేసి గెలిపిస్తామని గిరిజన తండాలు మద్దతు తెలుపుతున్నాయని బీఆర్ ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, ఓయూ జాక్ చైర్మన్ కరాటే రాజునాయక్ తెలిపారు. శని వారం నర్సాపూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో గిరిజన సంఘ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. నర్సాపూర్, మెదక్, సంగా రెడ్డి నియోజకవర్గాల్లోని 231 గిరిజన తండాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రా మిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేశామన్నారు. సమావేశంలో జడ్పీటీసీ బాబ్యానాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజారా, ప్రధాన కార్యదర్శి రోహిత్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెఖ్యానాయక్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌నాయక్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్‌సింగ్ నాయక్ పాల్గొన్నారు.



చిన్నశంకరంపేట ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

ఆర్థిక ఇబ్బందులతో యువకుల ఆత్మహత్య

స్వామి (ఫైల్)

నిజాంపేట, మే 11: ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసు కున్న ఘటన నిజాంపేట పోలీ స్‌స్టేషన్ పరిధిలోని నగరం తండాలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరం తండాకు చెందిన కేతావత్ స్వామి (24)కి ఏడాది క్రితం శిరీషతో వివాహమైంది. వీరి వివాహానికి కొంత అప్పు కావడంతో ఇబ్బందులు పడుతు న్నాడు. స్వామి తాత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం అప్పులు చేశాడు. ఈ అప్పులు రోజురోజుకూ పెరగడంతో, అవి తీర్చే మార్గం కనబడక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలోనే స్వామి తన పొలం వద్ద చెట్టుకు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీని వాస్‌రెడ్డి తెలిపారు. ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ నాయకుడు, నిజాంపేట, రామాయంపేట మండలాల ఎన్నికల ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అంత్యక్రి యల నిమిత్తం రూ.5 వేలు మాజీ సర్పంచ్ గేమ్‌సింగ్ అందజేశారు.

పురుగు మందు తాగి మరో యువకుడు..

చిన్నశంకరంపేట, మే 11: ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన చిన్నశంకరంపేట పోలీ స్‌స్టేషన్ పరిధిలోని చెన్నాయపల్లిలో శని వారం జరిగింది. ఎస్సై నారాయణ తెలి పిన వివరాల ప్రకారం.. చెన్నాయపల్లి గ్రా మానికి చెందిన శ్రీశైలం(24) చందంపేట శివారులోని పరిశ్రమలో పని చేస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో గ్రామ శివారులోని పొలానికి వెళ్లి పురుగు మందు తాగాడు. ఈ విష యాన్ని గమనించిన కుటుంబీకులు వెంటనే నార్సింగిలోని ఓ ప్రైవేటు దవా ఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే శ్రీశైలం మృతి చెందాడని తెలి పారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి

మెదక్ రూరల్, మే 11: హవేళీఘనపూర్ మండలం కూచన్‌పల్లికి చెందిన 8మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంపీపీ శేరి నారాయణరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీపీ కండు వాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ బయ్యన్న, నాయకులు భాస్కర్, భూమేశ్, చాంద్‌పాషా ఉన్నారు.

మెదక్ మండలంలోని గుట్టకిందిపల్లి గ్రామా నికి చెందిన కాంగ్రెస్ నాయకులు మెదక్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజాగౌడ్, జడ్పీవైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, కిష్టయ్య ఆధ్వర్యంలో పార్టీలో శనివారం చేరారు. వారికి ఆమె గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీలో చేరిన వారితో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి

మెదక్‌రూరల్: పేరూర్‌లో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

చేగుంట: కర్నాల్‌పల్లిలో ప్రచారం చేస్తున్న యూత్ సభ్యులు

రామాయంపేట: రాయిలాపూర్‌లో ఇంటింటి ప్రచారంలో నాయకులు

నిజాంపేట: చల్మెడ ప్రచారంలో ఎంపీటీసీ బాల్‌రెడ్డి, నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630, 9989554915.
NT-5278
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

రుణగ్రహీత -కమ-తనఖాదారు పేరు మరియు చిరునామా: 1. శ్రీ చైతన్య ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహించు దాని మేనేజింగ్ పార్టనర్ శ్రీ వనపర్తి వెంకటేశం, సర్వే నెం. 268, మాసాయిపేట గ్రామం, ఎల్లుర్తి మండలం, మెదక్ జిల్